## సమిష్టి సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా ఇస్నాపూర్


- ఇస్నాపూర్ మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్
- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం

4





www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
మంగళవారం
03-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 73
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10


# నామినేటెడ్ పదవుల భర్తీ ఎప్పుడో?



### ఆశావహుల ఎదురుచూపులు

- జెండాలు మోసిన సీనియర్లకు పదవులు దక్కేనా?
- పేట కాంగ్రెస్ కార్యకర్తల్లో అసంతృప్తి
- రెండేళ్లు గడుస్తున్నా దక్కని ఫలితం
- ఎమ్మెల్యే చూపు ఎవరి వైపో?

3

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పదేళ్ల నిరీక్షణ తర్వాత అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు దక్కకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కి నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ ఇంకా కొలిక్కి రాకపోవడంతో సీనియర్ నాయకులు, కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి పలుమార్లు ఈ విషయాన్ని తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి ఫలితం లేకపోవడంపై క్యాడర్ తలలు పట్టుకుంటోంది.

- రామాయంపేట, (సిరి న్యూస్)



4

# నిమ్జ్ లో మౌలిక వసతుల కల్పనకు కసరత్తు

- సేకరించిన భూముల్లో రోడ్లు, వసతులు కల్పించేలా ప్రణాళికలు
- కలెక్టర్ ప్రావీణ్య సమీక్ష సమావేశంలో పాల్గొన్న జగ్గారెడ్డి

సంగారెడ్డి, మార్చి 2(సిరి న్యూస్): నిమ్జ్ లో మౌలిక వసతులు కల్పించే ఎస్ఆర్అర్ కన్స్ట్రక్షన్ కంపెనీకి ఇప్పటివరకు సేకరించిన భూములను అప్పగించాలని కలెక్టర్ సూచించారు. సోమవారం ఆమె టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.

# ప్రజావాణి వినతుల వెల్లువ



5

### ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి

- మండల స్థాయిలో ప్రజావాణి యధాతథం
- వివిధ సమస్యలపై 74 దరఖాస్తులు స్వీకరణ
- అధికారుల సమీక్షలో శాఖల పనితీరు మరింత మెరుగుపడే దిశగా దిశా నిర్దేశం
- అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహించుకోవాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

మెదక్ మార్చి 02(సిరిన్యూస్) : ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని,మండల స్థాయిలో ప్రజావాణి యధాతథంగా కొనసాగుతుందని,శాఖల వారీగా పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి, అనంతరం అధికారులతో శాఖల వారీగా పనితీరుపై సమీక్షించారు. ముందుగా ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించుకున్నారు.

# శిశు సంరక్షణకు ప్రాధాన్యం !

- **వయోవృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి**
- **శిశు గృహం, ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**



**సంగారెడ్డి, మార్చి 2 (సిరిన్యూస్):** జిల్లాలో చిన్నారుల సంరక్షణ, దత్తత ప్రక్రియ వేగవంతం చేయడం, వయోవృద్ధుల సంక్షేమ సేవలను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సోమవారం మహిళా ప్రాంగణంలోని శిశు గృహ కేంద్రం, ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, సేవలపై ఆరా తీసి, వృద్ధులకు అందుతున్న సదుపాయాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న ఏడుగురు చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందిస్తున్న పోషకాహారం (ఫీడింగ్), వైద్య సేవలు తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల దత్తత ప్రక్రియపై విచారణ చేయగా, దత్తత ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.శిశు గృహం ద్వారా చిన్నారులకు మంచి ఆరోగ్య సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనిఅధికారులకు సూచించారు. చిన్నారుల అవసరాలకు సంబంధించిన ఏవైనా అంశాలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం అక్కడే నిర్వహిస్తున్న వయోవృద్ధుల డే కేర్ (ప్రణామ్) సెంటర్‌ను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ఈ కేంద్రం ద్వారా వయోవృద్ధులకు అందుతున్న సేవలపై అక్కడున్న వృద్ధులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వారు ఎప్పటి నుంచి కేంద్రానికి వస్తున్నారు, ఏర్పాట్లు ఎలా ఉన్నాయి, రోజువారీ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తున్నారు అనే అంశాలపై ఆరా తీశారు. వృద్ధులు మాట్లాడుతూ డే కేర్ సెంటర్‌లో క్యారం, చెస్, పత్రికలు, టీవీ వంటి సదుపాయాలు ఉండటంతో సంతోషంగా సమయం గడుపుతున్నామని, భోజనానికి ఇంటికి వెళ్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారు ఆహ్లాదకరంగా సమయం గడపడానికి డే కేర్ ప్రణామ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వృద్ధులు ఈ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డే కేర్ సెంటర్‌లోని మెంబర్షిప్ రిజిస్టర్, విజిటర్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు. సెంటర్‌ను సందర్శించే వయోవృద్ధులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా డే కేర్ సెంటర్‌లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని, మరింత మెరుగైన సేవలు అందించాలని, ఫిజియోథెరపీ సామగ్రి అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, డిసిపి రత్నం, మేనేజర్ మొగులయ్య, సఖి సీఏ కల్పన, డే కేర్ సిబ్బంది దీప, జయశ్రీ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి జయశ్రీ పాల్గొన్నారు.



## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి

- **జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య... ప్రజావాణికి 56 ఆర్జీలు**


**సంగారెడ్డి, మార్చి 2(సిరిన్యూస్):** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు , నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ల ఉమహారతి తో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, తదితర అంశాలతో పాటు పంచాయతీరాజ్ ఇంజనిరింగ్, వ్యవసాయ, విద్య, వైద్య ఆరోగ్య, డి డబ్ల్యు ఓ, డి సి ఎస్ ఓ, పశుసంవర్ధక, శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి లో 56 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అర్జి దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు, పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

- **జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**సంగారెడ్డి, మార్చి 2 (సిరిన్యూస్):** గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతా యుతంగా పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు (నాలుగు మండలాలకు చెందిన 4వ బ్యాచ్) నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమానికి సోమవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్పంచులను ఉద్దేశించి మాట్లాడుతూ, శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో గ్రహించి, శిక్షణలో నేర్చుకున్న అన్ని విషయాలు గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామానికి మంచి చేయాలన్న, గ్రామంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా చట్టపరమైన నిబంధనల మేరకు అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఉన్న సమస్యలను ఎలా గుర్తించాలి, వాటిని ఎలా పరిష్కరించాలి, అందుబాటులో ఉన్న నిధులను ఎలా సక్రమంగా వినియోగించుకోవాలి వంటి అంశాలపై ఈ శిక్షణ ద్వారా స్పష్టత లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పాలన అందించడం సర్పంచుల ప్రధాన బాధ్యతని అన్నారు. నిధులను సక్రమంగా వినియోగించి, ప్రాధాన్యత ఆధారంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను మార్చి 31 లోగా పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వేసవి కాలంలో నీటి సరఫరా సవ్యంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలతో మమేకమై బాధ్యతాయుతంగా పనిచేయాలని సర్పంచులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులకు సంబంధించిన మెటీరియల్‌తో కూడిన బ్యాగులను జిల్లా కలెక్టర్ సర్పంచులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు, డి.డబ్ల్యూ.ఓ లలిత కుమారి ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.








# నామినేటెడ్ పదవుల భర్తీ ఎప్పుడో?

## ఆశావహుల ఎదురుచూపులు

- జెండాలు మోసిన సీనియర్లకు పదవులు దక్కేనా?
- పేట కాంగ్రెస్ కార్యకర్తల్లో అసంతృప్తి
- రెండేళ్లు గడుస్తున్నా దక్కని ఫలితం
- ఎమ్మెల్యే చూపు ఎవరి వైపో?

**రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పదేళ్ల నిరీక్షణ తర్వాత అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు దక్కకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కి నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ ఇంకా కొలిక్కి రాకపోవడంతో సీనియర్ నాయకులు, కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు దృష్టికి పలుమార్లు ఈ విషయాన్ని తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి ఫలితం లేకపోవడంపై క్యాడర్ తలలు పట్టుకుంటోంది.**

**రామాయంపేట, (సిరి న్యూస్)**




### మూడేళ్లుగా ఖాళీగానే మార్కెట్ కమిటీ పీఠం..

రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీకాలం 21.01.2023తో ముగిసింది. 2026 జనవరి నాటికి ఈ పదవులు ఖాళీ అయి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తోంది. ఇంతకాలం గడుస్తున్నా, నూతన పాలకవర్గాన్ని నియమించడంలో ఎందుకు జాప్యం జరుగుతుందో అర్థం కాక కార్యకర్తలు సతమతమవుతున్నారు. సకాలంలో కమిటీని భర్తీ చేసి ఉంటే, ఈపాటికి 40 నుండి 50 మంది కార్యకర్తలకు అవకాశం దక్కి ఉండేదని, ఈ జాప్యం వల్ల తమలాంటి సీనియర్లకు తీవ్ర నష్టం జరుగుతోందని వారు వాపోతున్నారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు పూర్తి కావడంతో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక జరగనుంది.. రామాయంపేట మున్సిపాలిటీకి సంబంధించి నలుగురు కో ఆప్షన్ మెంబర్లను నామినేటెడ్ చేయాల్సి ఉంది. అయితే ఈ పదవులు మొదటినుండి పార్టీ జెండాలు మూసిన సీనియర్ కార్యకర్తలకు ఇవ్వాలని ఆశ వహులు కోరుతున్నారు.గతంలో పదవులు అనుభవించిన వారికి కాకుండా వేరే వాళ్ళకి అవకాశం ఇస్తే బాగుంటుందని తెలిపారు..

### సామాజిక సమీకరణాలు – ఆశావహుల పోటీ..

రామాయంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని రిజర్వేషన్లో భాగంగా ఎస్టీ (ST) సామాజిక వర్గానికి కేటాయించారు. ఈసారి చైర్మన్ పదవి చిన్న శంకరంపేట మండలానికి దక్కే అవకాశం ఉంది. ఇక జనరల్ కోటాలో ఉన్న వైస్ చైర్మన్ పదవి కోసం పోటీ తీవ్రంగా ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తమ వంతు కృషి చేశామని, ఈసారి వైస్ చైర్మన్ పదవిని వైశ్యులకు కేటాయించాలని స్థానిక వైశ్య సంఘం నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పదవ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన వైశ్య సంఘం నాయకుడు ఎన్ని శెట్టి అశోక్ గుప్తా సతీమణి శ్రీవాణి పరాజయం పాలయ్యారు. దీంతో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ గుప్తాకు ఇచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.




### ఏకాభిప్రాయం కుదిరేనా..?

గతంలో చిన్న శంకరంపేట, రామాయంపేట మండలాల ముఖ్య నాయకులతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అందరూ కూర్చుని ఏకాభిప్రాయంతో చైర్మన్, వైస్ చైర్మన్ పేర్లను సూచించాలని ఆదేశించారు. అయినప్పటికీ, ఇప్పటి వరకు కార్యవర్గ భర్తీ విషయం ఒక కొలిక్కి రాలేదు.

### ఎన్నికల కోడ్ భయం

త్వరలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉందని, ఆలోపే వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని భర్తీ చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు. జెండాలు మోసిన కార్యకర్తలు పదవుల కోసం కళ్ళల్లో వత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారని, ఇప్పటికైనా ఎమ్మెల్యే రోహిత్ రావు స్పందించి రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని వెంటనే ప్రకటించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# మార్చి 12 న పటాన్ చెరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మార్చి 10, 11 వ తేదీలలో నియోజకవర్గస్థాయి మహిళల క్రీడా పోటీలు

**పటాన్ చెరు, మార్చి 2 (సిరి న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని ఈ నెల 12 వ తేదీన పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా నియోజకవర్గ స్థాయి మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించబోతున్నట్లు స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మహిళ దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు.. నియోజకవర్గ పరిధిలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘాల సభ్యులకు ఈ నెల 10, 11 తేదీలలో మైత్రి మైదానం వేదికగా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు 12 వ తేదీన బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధి లోని మహిళలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు. ఈ సమావేశంలో ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్, సుధాకర్, సుధాకర్, రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఇందిరా క్రాంతి పథం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నిమ్జ్ లో మౌలిక వసతుల కల్పనకు కసరత్తు

- సేకరించిన భూముల్లో రోడ్లు, వసతులు కల్పించేలా ప్రణాళికలు
- కలెక్టర్ ప్రావీణ్య సమీక్ష సమావేశంలో పాల్గొన్న జగ్గారెడ్డి

**సంగారెడ్డి, మార్చి 2( సిరిన్యూస్):** నిమ్జ్ లో మౌలిక వసతులు కల్పించే ఎస్ఆర్అర్ కన్స్ట్రక్షన్ కంపెనీకి ఇప్పటివరకు సేకరించిన భూములను అప్పగించాలని కలెక్టర్ సూచించారు. సోమవారం ఆమె టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్ అభివృద్ధి చేసేందుకు వీలుగా పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. లే అవుట్ ప్రకారం రోడ్లు, ఇతరత్ర మౌలిక వసతులు కల్పించేందుకు సేకరించిన భూముల్లో హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గతంలోనే భూములు తీసుకుని రైతులకు నష్ట పరిహారం చెల్లించామని కానీ మొన్నటి వరకు ఆ భూముల్లో పనులు చేపట్టకపోవడంతో పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఇచ్చామని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు చేపట్టనుండటంతో ఇకపై పంటలు వేయకుండా చూడాలని, ఐదివరకే పంటలు వేసి ఉంటే కోతలు పూర్తయ్యే వరకు వేచి చూడాలన్నారు. సర్వేకు ఎలాంటి ఆటంకాలు లేకుండా శాంతియుత వాతావరణం లో నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

సర్వే సందర్భంగా వేసిన హద్దు రాళ్ళను రైతులేవరూ తొలగించవద్దని, అలా చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశం లో అడిషనల్ కలెక్టర్ లు మాధురి, పాండు లతో పాటు టీజిఐఐసి జోనల్ మేనేజర్ విఠల్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి , తాహిల్దార్ లు పాల్గొన్నారు.



## సమిష్టి సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా ఇస్నాపూర్

- ఇస్నాపూర్ మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్
- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు సంక్షేమ.. పథకాలు
- పారిశుద్ధ్యం, మంచినీరు, విద్యుత్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**పటాన్ చెరు, మార్చి 2 (సిరి న్యూస్) :** నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటీ ని ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులతో కలిసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లకడారం వార్డు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సుమలత అధ్యక్షతన ఏర్పాటు చేసిన పురపాలిక తొలి పాలకవర్గ సమావేశానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పటాన్ చెరు నియోజక వర్గంలో నూతనంగా 5 మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి మున్సిపల్ సమగ్ర అభివృద్ధి కోసం ఇప్పటికే 15 కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రతి వార్డు పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల కోసం వీటిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఐదు సంవత్సరాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని మంచినీరు, విద్యుత్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి వార్డుని అభివృద్ధి పతంలో ముందుకు తీసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవి రెడ్డి, కమిషనర్ వెంకట కిషన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.




## ముగిసిన అధ్యక్షుల శిక్షణ కార్యక్రమం

- రాహుల్ గాంధీని కలిసిన ఆంజనేయుల గౌడ్ కుటుంబ సభ్యులు

**నర్సాపూర్, మార్చి 2 (సిరి న్యూస్) :** వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి హిల్స్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమానికి సోమవారం లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యక్రమాలు, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించారు ఈ శిక్షణా శిబిరం ద్వారా పార్టీ నాయకులకు పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పై విది విధానాలు,ఎన్నికల వ్యూహాలపై ప్రత్యేక అవగాహన కల్పించినట్లు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ప్రకటనలలో తెలిపారు అంతరం కుటుంబసభ్యులతో రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డిసిసి అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.







# ప్రజావాణి వినతుల వెల్లువ

- ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి
- మండల స్థాయిలో ప్రజావాణి యధాతథం
- వివిధ సమస్యలపై 74 దరఖాస్తులు స్వీకరణ
- అధికారుల సమీక్షలో శాఖల పనితీరు మరింత మెరుగుపడే దిశగా దిశా నిర్దేశం
- అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహించుకోవాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

**మెదక్ మార్చి 02(సిరిన్యూస్):** ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని,మండల స్థాయిలో ప్రజావాణి యధాతథంగా కొనసాగుతుందని,శాఖల వారీగా పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి, అనంతరం అధికారులతో శాఖల వారీగా పనితీరుపై సమీక్షించారు. ముందుగా ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని ప్రతి సోమవారం ప్రజల సమస్యలపై ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని మండల స్థాయిలో ప్రజావాణి యధాతథంగా కొనసాగుతుందని ప్రజలు అందించిన దరఖాస్తులపై క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు పరిష్కార దిశగా కృషి చేయాలని ఆదేశించారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, వివిధ అంశాలపై ప్రజలు నుడి 74 దరఖాస్తుల సమర్పించారని తెలిపారు. ప్రజలు అందించిన దరఖాస్తులపై అర్హత మేరకు పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో శాఖల వారీగా అభివృద్ధి సంక్షేమ పథకాల పనితీరుపై చర్చించారు. చిత్తశుద్ధితో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏఓ యూనస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలి

**సంగారెడ్డి , మార్చి 2 సిరి న్యూస్:** జిల్లా యువజన, క్రీడా కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన సి.ఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో కూడా అద్భుత ప్రతిభ కనబర్చి మొదటి, రెండవ, మూడవ స్థానాలను సాధించారు. ఈ క్రీడాకారుల విజయాలను గుర్తించేందుకు జిల్లా కలెక్టర్ వారిని ఘనంగా సన్మానించారు. క్రీడా రంగంలో జిల్లాకి ప్రాతినిధ్యం వహిస్తూ విశేషంగా రాణించిన మొత్తం 75 మంది క్రీడాకారులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. విభిన్న క్రీడా విభాగాల్లో జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విషయం తెలిసిందే. అత్య పత్య గేమ్ విభాగంలో బాలబాలికలు 24 మంది పాల్గొని రాష్ట్ర స్థాయిలో మెరిసిన ప్రదర్శన కనబరిచారు. రెజ్లింగ్ లో 4 మంది, స్విమ్మింగ్ లో 5 మంది, కిక్ బాక్సింగ్ లో 6 మంది రాష్ట్రస్థాయిలో విజయాలను సాధించి జిల్లాకు గౌరవాన్ని తీసుకువచ్చారు. వు షు 13 మంది క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ చూపగా, జిమ్నాస్టిక్స్ లో 1, యోగా విభాగంలో 1, బాక్సింగ్ లో ఇద్దరు రాష్ట్ర స్థాయి పతకాలను సొంతం చేసుకున్నారు. అలాగే బాల్ బాడ్మింటన్ లో 3 , పవర్ లిఫ్టింగ్ లో 1, కరాటేలో 5, బాడ్మింటన్ లో 4, తైక్వాండోలో 6, క్యారమ్ లో ఇద్దరు క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో కీర్తి ప్రాప్తి సాధించారు. ఈ విభాగాలన్నింటిలోనూ జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు తమ కృషి, నిబద్ధత, ప్రతిభతో ఎవరికి తీసిపోకుండా పోటీ పడి స్థానాలను సాధించడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... క్రీడా రంగంలో జిల్లాకు ఇది గర్వకారణం. రాష్ట్ర స్థాయి పోటీల్లో మెరిసిన ఈ యువ క్రీడాకారులు భవిష్యత్తులో దేశ స్థాయిలో రాణించే లా కురుషిచేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని మరింత ఎత్తుకు ఎదగాలని ఆశిస్తున్నాము అన్నారు. క్రీడాకారులు సాధించిన విజయం వారి కృషి ఫలితం, తల్లిదండ్రులు, కోచ్ ల కృషి, శ్రమ కూడా దీనిలో భాగమేనని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమలో జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి టి.అఖిలేష్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## సంబరాల కేళి రంగోలి

- జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, మార్చి 02 (సిరి న్యూస్) : హోలి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ ప్రతిమా సింగ్ జిల్లా ప్రజలకు హోళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.



# పరిశుభ్రతతోనే ఆరోగ్యం




- అంకెనపల్లిలో సాంస్కృతిక సారథి అవగాహన కార్యక్రమం

**సదాశివపేట.మార్చి 2. (సిరి న్యూస్) :** గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్య రక్షణకు పరిశుభ్రతే మూలస్తంభమని తెలియజేస్తూ సంగారెడ్డి జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో సోమవారం నాడు అంకెనపల్లి గ్రామంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిణి విజయలక్ష్మి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గ్రామంలో కళా ప్రదర్శనల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, పచ్చదనం, డ్రగ్స్ నివారణ, మూఢనమ్మకాల నిర్మూలన వంటి సామాజిక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పాటలు, నృత్యాలు, నాటికల రూపంలో ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా సందేశాలు అందించారు. యువతకు మార్గదర్శనం చదువు వలన సమాజంలో మంచి గుర్తింపు, హోదా, గౌరవం లభిస్తాయని కళాకారులు వివరించారు. విద్యార్థులు గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వంటి దుష్ప్రవర్తనలకు లోను కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పాటల ద్వారా చైతన్యం కల్పించారు.విద్యార్థుల కదలికలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, హెపటైటిస్ వంటి వ్యాధులను నివారించవచ్చని వివరించారు. దోమలు పెరగకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, దోమతెరలు వాడాలని సూచించారు. బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలికి, స్వచ్ఛ అంకెనపల్లిగా గ్రామాన్ని తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య మాట్లాడుతూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో అంకెనపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు. అందరూ కలిసిమెలిసి గ్రామాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జ్యోతి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అవినాష్, సంగమేష్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో అక్రమ ఆక్రమణలపై చర్యలు కోరిన బీరంగూడ గ్రామస్తులు



**అమీన్‌పూర్, మార్చి 2, (సిరిన్యూస్) :** అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ డివిజన్‌లో జరుగుతున్న అక్రమ ఆక్రమణలను మరియు తప్పుడు ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని బీరంగూడ గ్రామస్తులు అమీన్‌పూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామస్తుల వివరాల ప్రకారం, శంబులింగేశ్వర దేవస్థానం సర్వే నెంబర్ 783లో ఉన్న 20 గుంటల స్థలంలో పాత ఆలయం పక్కన కొత్త దేవాలయం నిర్మించి గత ఎనిమిది సంవత్సరాలుగా మహాశివరాత్రి, కార్తీకమాసం, వినాయక చవితి, నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పది సంవత్సరాల క్రితం భూమి సర్వే నిర్వహించి దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ కూడా నిర్మించారని తెలిపారు. అయినప్పటికీ కొందరు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. అలాగే సర్వే నెంబర్ 767లో కీర్తిశేషులు నారాయణ కుటుంబానికి చెందిన 3 గుంటల భూమిని గత 50 సంవత్సరాలుగ వినియోగిస్తున్నారని, బఫర్ జోన్ రోడ్డు విస్తరణలో ఇప్పటికే 5 గుంటల భూమిని కోల్పోయినట్లు పేర్కొన్నారు. కొకలా శ్రీనివాస్, లింగంగౌడ్, భాస్కర్ రెడ్డి తదితరులు అక్రమ నిర్మాణాలు చేస్తూ తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఇట్టి ఆక్రమణదారులు కోకల శ్రీనివాస్ 1. శంబుణికుంటలో నిర్మించిన కమర్షియల్ భవనం, 2.శంబుని కుంటలో నిర్మించిన ఇల్లు, అలాగే భాస్కర్ రెడ్డి జయలక్ష్మి నగర్-బాలాజీ నగర్ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా హైటెన్షన్ బఫర్ జోన్ నిబంధనలు పాటించకుండా నిర్మించిన మూడు అంతస్తుల భవనాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై విచారణ జరిపి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ గ్రామ నాయకులు ఆదెల్లి రవీందర్, మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ, చిన్న వీరేష్, నక్కల కిష్టయ్య, ఎడ్ల రాజ మల్లేష్, బంటు శివ, బంటు రమేష్, ఎడ్ల అశోక్, శంకరయ్య, సారా నరేష్, పెద్ద వీరేష్, బంటు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



## పంచాయతీ చట్టాలపై వార్డు సభ్యులకు మార్గదర్శక శిక్షణ

**మునిపల్లి, మార్చి 2 (సిరి న్యూస్) :** మునిపల్లి మండల రైతు వేదిక వద్ద కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు పంచాయతీ రాజ్ చట్టం, వార్డు సభ్యుల హక్కులు, విధులపై మార్గదర్శక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. తేదీ 04.03.2026 బుధవారం నుండి 08.03.2026 ఆదివారం వరకు ఐదు రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 9.00 గంటలకు ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగనుందని ఎంపీడీవో మునిపల్లి తెలిపారు.మూడు విడతలలో భాగంగా మొదటి విడతగా నిర్వహిస్తున్న ఈ శిక్షణలో అల్లాపూర్, బుసరెడ్డిపల్లి, బొడపల్లి, హైదళాపూర్, ఖమ్మంపల్లి, మల్లారెడ్డిపేట, మల్లిఖార్జునపల్లి, మునిపల్లి, పెద్ద గోపులారం, పోల్కంపల్లి, తక్కడపల్లి గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు పాల్గొననున్నారు.పంచాయతీ పాలనపై పూర్తి అవగాహన కల్పించి గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్రను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.సంబంధిత వార్డు సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

## పదవ తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యం



**గుమ్మడిదల, మార్చి 2 (సిరి న్యూస్) :** పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోనే మంచి పేరు తీసుకురావాలని తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ సోనీ శేఖర్ రెడ్డి సూచించారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల నిమిత్తం సోమవారం పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మద్ది సోనీ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితంలో ఒక కీలకమైన దశ అన్నారు. ఈ పరీక్షల్లో సాధించే ఫలితాలే భవిష్యత్ విద్యాభ్యాసానికి బలమైన పునాది వేస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని, సమయపాలన పాటించి, గురువుల సూచనలు అనుసరిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సూచించారు. గ్రామానికి, మండలానికి, జిల్లాకు గర్వకారణంగా నిలవాలని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక ప్రోత్సాహం అందిస్తూ, ఒత్తిడి లేకుండా చదివే వాతావరణాన్ని కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడగల సామర్థ్యం కలిగి ఉన్నారని, కృషి చేస్తే అగ్రస్థానాలు సాధించడం అసాధ్యం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, కౌన్సిలర్లు అభిశెట్టి రాజశేఖర్, నర్సంపల్లి రాజు రెడ్డి, బి ఆర్ ఎస్ యువ నాయకులు మద్ది శేఖర్ రెడ్డి, బ్యాగరి వరలక్ష్మి కృష్ణ, నాయకులు మురళి, మద్ది రామ్ రెడ్డి, బోర శ్రీనివాస్ రెడ్డి, మద్ది ప్రవీణ్ రెడ్డి, మద్ది శ్రీనివాస్ రెడ్డి, శ్యామల నవీన్ రెడ్డి, శ్యామల అనిల్ రెడ్డి, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణపై విస్తృత అవగాహన కార్యక్రమం



**రామ చంద్రపురం( సిరి న్యూస్ 02):** పటాన్చెరు సర్కిల్ పరిధిలో డోర్ టు డోర్ చెత్త సేకరణ వ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేసేందుకు మున్సిపల్ అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పట్టణ నిర్మాణమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. గృహాల్లోనే చెత్తను వేరు చేయడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడంతో పాటు రీసైక్లింగ్ ప్రక్రియ సులభమవుతుందని చెప్పారు. చెత్తను నిర్దిష్ట సమయాల్లోనే సేకరణ సిబ్బందికి అందించాలని, రోడ్లపై లేదా ఖాళీ ప్రదేశాల్లో వేయకూడదని సూచించారు. డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్త వేరు చేసి ఇవ్వడం వంటి చిన్న చర్యలే పెద్ద మార్పులకు దారితీస్తాయని అన్నారు. ప్రజల సహకారం ఉంటేనే స్వచ్ఛ పటాన్చెరు సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫైజాన్ అలీతో పాటు ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం



సదాశివపేట. మార్చి 2. (సిరిన్యూస్) సదాశివపేట పట్టణంలోని స్థానిక చేనేత సహకార సంఘంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణ చైర్మన్, వైస్ చైర్మన్ పద్మశాలి కుల నలుగురు కౌన్సిలర్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సదాశివపేట పట్టణంలో పద్మశాలి కుల సంఘ భవన నిర్మాణం కోసం, భూమి కేటాయింపు కల్పించేందుకు తూర్పు జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి సహకారంతో కృషి చేస్తానని హామీ ఇస్తూ, పట్టణ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవి రూ.1,00,000 ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా, ఇండ్ల స్థలాలు లేని పద్మశాలి పేదలకు ప్రభుత్వ పరంగా ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కౌన్సిలర్లు బిట్ల నికిత ప్రేమ్ , ప్రియాంక పవన్,ఫణి క్రిష్ణ, నాగుల మణెమ్మ విజయ్ హాజరై తమకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిలుగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షడు గుండు సత్యనారాయణ, రాష్ట్ర యువజన అధ్యక్షుడు గంధమల్లె రాజు, ఈ కార్యక్రమ సభాధ్యక్షులు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నక్క ప్రభాకర్, మార్కండేయ మందిరం చైర్మన్ లడ్డు, కుల సంఘం పెద్దలు గున్నాల సత్యం, చిలువేరి వెంకన్న, సిద్ధాపురం రాములు, యెన్నం మల్లేశం, పోల సిద్దిరాములు, మాణిక్యం, జి.క్రిష్ణ, కొంగరి ప్రభు, నాగారం పెంటన్న, మద్దెల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పద్మశాలి సంఘ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి అందరూ కలిసి సహకరించాలని పిలుపునిచ్చారు. సంఘ ప్రతినిధులు విరాళం అందించినందుకు, హామీలు ఇచ్చినందుకు వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవికి కృతజ్ఞతలు తెలిపారు.

- **చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్, పద్మశాలి కౌన్సిలర్లకు సన్మానం**
- **పద్మశాలి భవన నిర్మాణానికై వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం**
- **పద్మశాలి సంఘం-1 అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం**



# 12వ వార్డు కౌన్సిలర్ పులి మామిడి మమత రాజుకు సన్మానం



సదాశివపేట. మార్చి 2 (సిరిన్యూస్): సదాశివపేట పట్టణంలోని పి.ఎం.ఆర్ క్యాంపు కార్యాలయంలో సాధారణ మున్సిపల్ ఎన్నికలలో 12 వ వార్డునుండి గెలిచినటు వంటి పులిమామిడి మమత రాజు దంపతులను ఉషాకిరణ్ యూత్ సభ్యులు శాలువాల వేసి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బామిని రవి కుమార్ మాట్లాడుతూ మా చిన్నానాటి మిత్రుడు పులిమామిడి రాజు రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని వారు ఇట్టి సందర్భంగా గుర్తు జేశారు. ఇలాంటి మంచి మిత్రుడు మాకందరికి దొరకడం మా పూర్వజన్మ సుకృతమని బామిని రవి, బుసరెడ్డి పల్లి వెంకటేశం అన్నారు. అదేవిధంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఇంత చక్కటి మిత్రులు నా వెన్నంటు ఉండి ముందుకు నడిపిస్తున్నందుకు ఉషాకిరణ్ యూత్ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలందరికి, మిత్రులందరికి, శ్రేయోభిలాషులకు ముందుగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు, సభ్యులు, మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# కుప్పానగర్‌లో ఎల్లమ్మ జాతరకు సర్వం సిద్ధం




ఝురాసంఘం, మార్చ్ 2{సిరిన్యూస్!: ఝురాసంగం మండలంలో గల కుప్పానగర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి.32 సంవత్సరాలుగా నిర్వీరమంగా ఎంతో భక్తి శ్రద్ధాలతో నిర్వహించబడుతున్న ఈ ఉత్సవంలో భాగంగా, 4వ తేదీ బుధవారం రోజు అమ్మవారికి అభిషేకం సాయంత్రం ఎల్లమ్మ నాటకం మొదటి భాగం ప్రదర్శించబడుతుంది, తేదీ 6న శుక్రవారం రోజు నిత్య పూజలు సాయంత్రం ఎడ్లబండ్లతో ఊరేగింపు మరియు సంస్కృతి కార్యక్రమాలు ఉంటాయి. చివరిరోజైనా 8వ తేదీ ఆదివారం నాడు ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటకం మూడో మూడో భాగం ప్రదర్శించబడుతుంది.కుప్పా నగర్ గ్రామంలో ప్రదర్శించబడుతున్న ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటకం విక్షించేందుకు అధిక సంఖ్యల్లో ప్రజలు పాల్గొనాలని గ్రామ పెద్దలు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు కోరుకుంటున్నారు..

# ఇన్‌చార్జి హెడ్ మాస్టర్‌గా శోభారాణి



పెద్దశంకరంపేట, మార్చి 2 (సిరి న్యూస్) : పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఇంచార్జి హెడ్ మాస్టర్ గా శ్రీమతి శోభా రాణి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన హెడ్ మాస్టర్ డీ వెంకటేశం గత నెలలో పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానం సీనియర్ స్కూల్ అసిస్టెంట్ గా ఉన్న శోభా రాణి నీ నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం నాడు ఆమె ఇంచార్జి హెడ్ మాస్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన వెంకటేశం తో పాటు అందరూ టీచర్లు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధే తమ లక్ష్యం

- **నిధులు మంజూరు చేయించిన జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డికి కృతజ్ఞతలు**
- **18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్**



సదాశివపేట. మార్చి 2. (సిరి న్యూస్) సదాశివపేట పట్టణంలో శాస్త్రిరోడ్డుకు జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి 73 లక్షలతో మం జూరు చేయించినందుకు, అదేవిధంగా వార్డుకు 2 బోర్లు,24 లక్షలతో అంతర్గత అండర్ గ్రౌండ్ డ్రైన్, సీసీ రోడ్లు మంజూరు చేయించారు. ప్రభుత్వం తరపున అందే సంక్షేమ పథకాలు అన్ని కుడా సకాలంలో అందే విధంగా కృషి చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్, వార్డు ప్రజలు జగ్గారెడ్డికి, నిర్మల జగ్గారెడ్డికి ధన్యావాదాలు తెలియచేసారు. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన వార్డు ప్రజలందరికీ రుణపడి ఉంటానని, వార్డు ప్రజల సేవ కొరకు 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## కుకునూరులో 17 సంవత్సరాల తర్వాత

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**కొల్చారం వెల్దుర్తి మార్చి 2 (సిరి న్యూస్)** వెల్దుర్తి మండల పరిధిలోని కుకునూరు గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008. 2009 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయులు విద్యార్థినిలు పెద్ద ఎత్తున పాల్గొని తాము చదువుకున్న పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు గతంలో పాఠశాలలో పనిచేసిన సీనియర్ ప్ర ధాన ఉపాధ్యాయులు యాదగిరి రాజు గోపాల్ దత్తు రెడ్డి చతుర్ సింగ్ దేవేందర్ రెడ్డి గతంలో ఇక్కడ చేసినప్పుడు తమ సమీప గ్రామాలైన ధర్మారం బస్వాపూర్ దామరంచ పంతులుపల్లి తదితర గ్రామాల నుండి వందల సంఖ్యలో విద్యార్థులు నరసి వచ్చి చదువుకునేవారని ప్రతి విద్యార్థి మంచిగా గుర్తుకు వచ్చేలా ఉండే పని చేసినట్లు గతంలో కుకునూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఎంత అద్భుతంగా చేయలేదని 2008 09 విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం సంతృప్తిని ఇచ్చిందని కితాబులిచ్చారు ఉపాధ్యాయుల పట్ల అంకితభావంతో గౌరవంతో నిర్వహించిన తీరును ప్రశంసించారు తన విద్యార్థులు వివిధ స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి రాజకీయంగా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో సైతం బిజినెస్ పరంగా అభివృద్ధి చెందడం ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు కన్న బిడ్డల కంటే విద్యార్థులు తమ దగ్గరికి వచ్చి సర్ మేము మీ దగ్గర చదువుకున్నాం అంటున్నప్పుడు ఎంతో గర్వంగా ఉండేదని ఎన్ని కోట్లు సంపాదించిన విద్యార్థులు తమందరిని గౌరవించడం పట్ల ఆనంద భాష్పాలు వెల్లి విరిసాయి ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పాఠశాల బయట నుండి పూల వర్షాన్ని కురిపించారు అనంతరం విద్యార్థులు తాము చేస్తున్న పనులను అందరిని అడిగి తెలుసుకున్నారు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని అందరి పట్ల గౌరవంగా

- **సీనియర్ ప్రధానోపాధ్యాయులు మాజీ మండల విద్యాధికారి యాదగిరి**

ఉండాలని సూచించారు విద్యార్థులు పై స్థాయికి వెళ్లడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థినీలు ఈశ్వరి సరిత సంయుక్త సంపతి కవిత మయూరి ప్రవీణ సుమలత జ్యోతి మమత గంగమ్మ చిప్ప లక్ష్మీకాంత్ నితీష్ మల్లేష్ రాజు నవీన్ కృష్ణ మహిపాల్ అశోక్ తుకారం రవి విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు




## పుల్లూరు త్రికుటేశ్వరాలయం నుండి భద్రాచలానికి తలంబ్రాలు




**సిద్దిపేట మార్చి 2 (సిరి న్యూస్)** సిద్దిపేటజిల్లా పుల్లూరు గ్రామంలోని త్రికుటేశ్వరాలయంలో భద్రాచల రాములోరి కళ్యానానికి అందించే గోటి తలంబ్రాల కార్యక్రమం కోటి తలంబ్రాల దీక్ష సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాలు కలశాలలో నింపి రామనామ స్మరణ చేసుకుంటూ పురవీధుల గుండా కాషాయ జెండాలు, కలశాలతో భారీ ర్యాలీతో దేవాలయానికి చేరుకొని వడ్లను ఓలిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామకోటి రామరాజు భక్తులచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చారు. భక్తులు అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. 4సారి కళ్యానానికి 3క్వింటాల గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్రం నుండి అందిస్తూన్నామని రామకోటి రామరాజు తెలిపారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా, మేము ఓలిచే తలంబ్రాలు భద్రాచల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ఇంతటి అదృష్టాన్ని కలగజేసిన రామకోటి రామరాజు ఆలయ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్వాహాలు బాలకిషన్, భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

## పెరిగిన కరువు భత్యం

# అమలు చేయాలి

- **బీడీ కాంగర్ ఫెడరేషన్ నాయకులు శివంది సత్యం డిమాండ్**



**రామాయంపేట, మార్చి 2 (సిరి న్యూస్) :** రాష్ట్రంలోని బీడీ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన పెరిగిన కరువు భత్యంను వెంటనే అమలు చేయాలని తెలంగాణ బీడీ కామ్గార్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివంది సత్యం సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏప్రిల్ 1, 2026 నుండి మార్చి 2027 వరకు వర్తించేలా ప్రభుత్వం ప్రకటించిన నిబంధనల ప్రకారం, ప్రతి 1000 బీడీలకు రూ. 5.50 చొప్పున కరువు భత్యం పెరిగిందని గుర్తు చేశారు. పెరిగిన కరువు భత్యంతో కలిపి 1000 బీడీలకు కార్మికులకు చెల్లించాల్సిన మొత్తం వేతనం రూ. 268.31 కు చేరుతుందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా నెలసరి వేతనంపై పని చేసే ఉద్యోగులకు మూల వేతనంపై అదనంగా రూ. 1.65 కరువు భత్యం పెరిగిందన్నారు. పెరిగిన ఈ వేతనాలను ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి తీసుకురావాలని, యాజమాన్యాలు ఏ మాత్రం జాప్యం చేయకుండా కార్మికులకు చెల్లించాలని కోరారు.తెలంగాణ బీడీ కామ్గార్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని, ప్రభుత్వం, యాజమాన్యాలు కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఉప్పల లక్ష్మణ్, ఐరేని రాజేందర్, గోజే సుధాకర్, రజినీకాంత్, తిలకన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల నిఘాలో తిమ్మారెడ్డిపల్లి మరియు మంగోల్ గ్రామాలు



**గజ్వేల్ మర్చి 2 (సిరి న్యూస్)** తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ లు, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులతో కలసి కుంకునుర్పల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో 08,మాంగోలు గ్రామంలో 04 సీసీ కెమెరాలను ప్రారంభించారు అనంతరం కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను సన్మానించి, గ్రామ ప్రజలను అభినందించారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ కుకునూర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు వివిధ సంఘాల నాయకులు సహకరించాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు ఉన్నచోట నేరస్తులు నేరం చేయడానికి వెనుకడుగు వేస్తారని, ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ రక్షణ కల్పించడంలో,అలాగే ఎన్నో ముఖ్యమైన కేసులు చేదించడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయన్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. సోషల్ మీడియా అవసరం మేరకే ఉపయోగించుకోవాలని గ్రామంలో. గంజాయి ఇతర మత్తుపదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం చాలా ముఖ్యమని . ముఖ్యంగా యువకులు విద్యార్థులు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని. వారి ప్రవర్తనలో ఏమైనా మార్పు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మంగోల్ సర్పంచ్ కర్ణాకర్ మరియు వార్డు మెంబర్లు, గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# మద్యం పానం వద్దు, ఆరోగ్యమే ముద్దు




**నార్సింగి, మార్చి 2 (సిరి న్యూస్) :** మండలం లోని నర్సంపల్లి గ్రామంలో మద్యం అమ్మకాలు, బెల్ట్ షాపుల నిర్వహణ పూర్తిగా నిషేధించారు. యువత భవిష్యత్తు సామాజిక ప్రశాంతత గ్రామ అభివృద్ధి కోసం బెల్టు షాపుల నిర్వహణను పూర్తిగా నిలిపివేయాలని గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. ఈ మేరకు సోమవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ బొమ్మగారి ప్రభాకర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, డ్వాక్రా సంఘాల మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో విస్తృత చర్చ అనంతరం మద్యనిషేధం తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఇతర నాయకులు మాట్లాడుతూ మధ్య పానం కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేసే వ్యాధి అని, "మద్యపానం వద్దు- ఆరోగ్యమే ముద్దు" అనే ఆలోచన తో మధ్య నిషేధాన్ని అమలు చేసినట్లు తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాల వల్ల యువత మద్యానికి బానిసలుగా మారి కుటుంబాలలో గొడవలు పెరగడం గ్రామ శాంతి భద్రతలకు విఘాతం

■ సర్పంచ్ భాగ్యలక్ష్మి గౌడ్

కలగడం లాంటి సమస్యలు తరచూ జరుగుతున్నాయని, వాటి నిర్మూలన కోసం తీర్మానం చేశామని అన్నారు. గ్రామంలో మద్యం క్రయ విక్రయాల పై పూర్తి నిషేధం విధించామని, ఇక మద్యం విక్రయాలను ఉపేక్షించబోమని, తీర్మానానికి వ్యతిరేకంగా మద్యం అమ్మకాలు చేస్తే లక్ష రూపాయలు, మద్యం అమ్మే వారిని పట్టించిన వారికి 25 వేల నజరానా ఇస్తామని కూడా తీర్మానం చేశామని తెలిపారు. గ్రామ సభలో చేసిన తీర్మానాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా అతిక్రమించ కూడదని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ భాగ్యలక్ష్మి, గ్రామ పెద్దలు హెచ్చరించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేకంగా మద్యం వల్ల కలిగే నష్టాలను వివరించాలని కోరారు. అనంతరం విద్యార్థులు, నాయకులు గ్రామ విధులలో మధ్య నిషేధం పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శామర్తి సందీప్, ఖలీల్, మాజీ సర్పంచ్ కొండాపురం బాలరాజు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఎంఏ రఫీఖ్, కాంగ్రెస్ నాయకుడు రాజేశ్వర్ గౌడ్, గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ జింక మృతి



**మనోహరాబాద్, మార్చి 2. సిరి న్యూస్** కుక్కల దాడిలో గాయాల పాలైన జింక చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని జీడిపల్లి గ్రామ శివారు వ్యవసాయ పొలాలలో సోమవారం చోటుచేసుకుంది. వ్యవసా య పొలాల్లోకి వచ్చిన జింకను గమనించిన కుక్కలు దాడి చేశాయి. గ్రామస్తులు గమనించి గాయాల పాలైన జింకకు ప్రథమ చికిత్స నిర్వహించి తాగునీరు తాపించా రు. అనంతరం అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి జింకను మెరుగైన చికిత్స కోసం తరలించారు. చికిత్స పొందుతూ జింక మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.




# రైతుబంధు నిధులు విడుదల చేయాలి

నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో సిద్దిపేట్ టు ముస్తాబాద్ రోడ్డుపై రైతుబంధు నిధులు విడుదల చేయాలని మరియు రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ ద్వారా వ్యవసాయ సాగుకు కాలువల ద్వారా విడుదలైన నీరు నారాయణరావుపేట మండలం గ్రామాలకు చేరడం లేదు అని నిరసిస్తూ రోడ్డుపై బైఠాంచారు. నారాయణరావుపేట మండలంలోని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు అందరు కలిసి రోడ్డుపై రాస్తారోకో ధర్నా నిర్వహించారు.

సిద్ధిపేట, (సిరి న్యూస్)

# మోడల్ యునైటెడ్ నేషన్స్ పోటీలలో రాణించిన విద్యార్థి

■ రాష్ట్రస్థాయికి పీఎంశ్రీ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి విద్యార్థిని ఎంపిక




**మెదక్ మార్చి 02 (సిరిన్యూస్) :** హవేలీ ఘన్పూర్ మండల పరిధిలోని కూచన్ పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని అభినయ రాష్ట్రస్థాయిలో నిర్వహించే మోడల్ యునైటెడ్ నేషన్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ తెలిపారు. మెదక్ కలెక్టర్ ఆడిటోరియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో జడ్పీహెచ్ఎస్ కూచన్ పల్లి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు అభినయ, సాత్విక మరియు సహస్ర లు పాల్గొనగా 9వ తరగతి చదువుతున్న అభినయ జిల్లాస్థాయిలో మూడో స్థానం పొంది రాష్ట్ర స్థాయి కి ఎంపికైందన్నారు. మెదక్ జిల్లా నుండి రాష్ట్రస్థాయికి మొత్తం 11 మంది విద్యార్థులు ఎంపికైనరని వారిలో,కూచన్ పల్లి విద్యార్థిని అభినయ ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. సోమవారం స్థానికులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని,మరియు గైడ్ టీచర్ లు త్యార్ల శ్రీనివాస్, సందీప్ కృష్ణ లను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఏప్రిల్ లో జరగబోయే రాష్ట్రస్థాయి మోడల్ యునైటెడ్ నేషన్స్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో గెలుపొంది జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మవారి పల్లకి సేవ





మెదక్, సిరి న్యూస్ : ప్రసిద్ధి చెందిన ఏడుపాయల పుణ్యక్షేత్రం వద్ద పౌర్ణమి సందర్భంగా ఘనంగా అమ్మవారి పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. ఆలయ పరిసర ప్రాంతాల్లో మాడవీధుల గుండా అమ్మవారి పల్లకి ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకోవడంతో పాటు పల్లకి సేవలను పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో వీరేశం మరియు సిబ్బంది పూర్తి ఏర్పాట్లు చేశారు.

# సిద్దిపేటలో నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు

**సిద్దిపేట మార్చి 2 (సిరి న్యూస్):** నార్కోటిక్ డాగ్స్ తో గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణకై సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా , కాలకుంట కాలనీ , ప్రభుత్వ మెడికల్ కాలేజీ దగ్గర ఉన్న కిరాణా షాపులు, టీ కొట్టులు, ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో 1 టౌన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ జి. మొగిలి మరియు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని.గంజాయి రహిత జిల్లా కొరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈసందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారంతో పట్టణంలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా అమ్మిన, విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా 1 టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ వాసుదేవరావు సూచించారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.